

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

● ఎమ్మెల్యే మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

● ఘనంగా జన్మదిన వేడుకలు



కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, చిత్రంలో శ్రీనివాసరెడ్డి, హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు

కడప ఎర్రముక్కపల్లె, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం పురస్కరించుకొని నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న టీడీపీ జిల్లా కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకల్లో భాగంగా భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాణం తొలి రథసారధి అమరావతి రూపశిల్పి చంద్రబాబునాయుడు అని తెలిపారు. మన రాష్ట్రం 2047 సంవత్సరానికి స్వర్ణాంధ్ర చరిత్రపుటల్లో నిలిచిపోయేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర నిర్మాత చంద్రబాబు

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం.సురేష్‌నాయుడు

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబేనని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం.సురేష్‌నాయుడు పేర్కొన్నారు. విజనరీతోనే ముందుకెళుతూ అభివృద్ధిలో, టెక్నాలజీలో అందరికీ ఆయనే ఆదర్శంగా ఉన్నారన్నారు. చంద్రబాబు 75వ వజ్రోత్సవ పుట్టిన రోజు వేడుకలు పోట్లదుర్తిలో సీఎం.సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్‌లో వేలాది మందికి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రొద్దుటూరు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన స్పెలిస్టు డాక్టర్స్ అన్ని రకాల జబ్బులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ కేక్‌ను పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీఎం సురేష్‌నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయ స్థాయిలో చక్రం తిప్పిన నాయకుడు చంద్రబాబే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పి.శివప్రతాప్‌రెడ్డి, సర్పంచి జి.పెద్దనరసింహులు, మాజీ సర్పంచి వెంకటరంగయ్య, టీడీపీ నాయకులు జయప్రకాష్‌నాయుడు, సుబ్బరాయుడు, కె.రామక్రిష్ణారెడ్డి, సి.గుర్రప్ప, సదాశివారెడ్డి, కొండారెడ్డి, సాయినాయుడు, వెంకటసుబ్బయ్య, ఎల్.రామసుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



భారీ కేక్‌ను కట్ చేస్తున్న సీఎం సురేష్‌నాయుడు




తీరనున్న ఉపాధ్యాయ కల

● ఆరేళ్ల తర్వాత డీఎస్సీ ప్రకటన

● జిల్లాలో 705 పోస్టుల భర్తీకి శ్రీకారం

● హర్షం వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు



కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి మెగా డీఎస్సీ ప్రకటించింది. జిల్లాలో 705 పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా తన తొలి సంతకం మెగా డీఎస్సీ నిర్వహణపైనే చేశారు. టెట్ పరీక్షను సైతం నిర్వహించారు. టెట్ ముగిసిన అనంతరం డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించినా... ఎస్సీ రిజర్వేషన్ ప్రక్రియ అడ్డురావడంతో డీఎస్సీ నిర్వహణకు బ్రేక్ పడింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ పూర్తి కావడంతో అనుకున్నట్లుగా డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించడం గమనార్హం. దీంతో టెట్‌లో ఉత్తీర్ణులై, డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో ఆనందానికి అవధులు లేవని చెప్పాలి.

● ఆరేళ్ల తర్వాత ప్రకటన

గతంలో (2014, 2018) టీడీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు డీఎస్సీ ఊసే ఎత్తలేదు. ఉమ్మడి జిల్లాలోని పలు పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత తీవ్రంగా ఉంది. అయినా గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ఒక్క ఉపాధ్యాయుడిని నియమించలేదు. సర్దుబాటు పేరుతో ఉన్నవారితో కుర్చీలాట ఆడారు. పలు పాఠశాలల్లో ఏకోపాధ్యాయ బోధనే దిక్కైంది. ఎన్నికల లబ్ధి కోసం గతేడాది చివర్లో హడావుడిగా డీఎస్సీ ప్రకటించింది. ఇందులో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఖాళీలు సక్రమంగా చూపించలేదు. ఎన్నికల ప్రకటన రావడంతో ఆ డీఎస్సీ ఊసే లేకుండా పోయింది. ఆ తర్వాత చంద్రబాబు సర్కార్ అధికారంలోకి రాగానే డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశారు.

● డీఎస్సీ అభ్యర్థుల్లో ఆనందం

ప్రభుత్వం డీఎస్సీ షెడ్యూల్ ప్రకటించడంతో అభ్యర్థుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా బీఈడీ, డీఈడీ చదివిన అభ్యర్థులు గత ఆరేళ్లుగా నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. ప్రస్తుతం మెగా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో బీఈడీ, డీఈడీ అభ్యర్థుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అలాగే 2024 అక్టోబరు 3 నుంచి 21 వరకు ఆన్‌లైన్ విధానంలో జిల్లాలో కడప, ప్రొద్దుటూరు కలిపి ఎనిమిది కేంద్రాల్లో టెట్ పరీక్షను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 23,044 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు కూడా విడుదలయ్యాయి. డీఎస్సీ నిర్వహణపై కసరత్తు ప్రారంభం కావడంతో పాటు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి ప్రకటించడంతో అభ్యర్థుల్లో ఆశలు చిగురించాయి. వైఎస్సార్ కడప జిల్లాలో వేలాది మంది అభ్యర్థులు ఇప్పటికే వేలల్లో ఖర్చు పెట్టుకొని కడప, కర్నూలు, నంద్యాలతో పాటు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు వంటి దూర ప్రాంతాల్లో శిక్షణ పొందుతున్నారు. కాగా ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా ఆ పాఠశాలలకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పనిభారం పెరగడంతో నాణ్యమైన విద్య కరువైందని ఉపాధ్యాయ సంఘాలు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో నూతన ప్రభుత్వం మెగా డీఎస్సీకి ప్రకటన చేయడం పట్ల అటు నిరుద్యోగులు, ఇటు ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. మరోవైపు ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు కూడా పెరిగే అవకాశం ఉందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల ఖాళీల జాబితాను తయారు చేశారు. తొలుత ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన నోటిఫికేషన్ నాటికి మండలాల వారీగా ఖాళీల జాబితాను రూపొందించడం విశేషం.

● జిల్లాలో పోస్టుల వివరాలు

ఉమ్మడి కడప జిల్లా ప్రాతిపదికన వైఎస్సార్ కడప జిల్లాలో ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ, పురపాలక (జిల్లా స్థాయి) విభాగంలో 705 పోస్టులు, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమం (జిల్లా స్థాయి) విభాగంలో నాలుగు పోస్టులు, జువైనల్ వెల్ఫేర్ పాఠశాలల్లో మూడు పోస్టులు మొత్తంగా జిల్లా స్థాయిలో 712 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. వీటిలో ఫస్ట్ లాంగ్వేజ్ 34, హిందీ 18, ఇంగ్లీష్ 81, గణితం 44, ఫిజికల్ సైన్స్ 30, బయలాజికల్ సైన్స్ 53, సోషల్ 65, ఫిజికల్ ఎడ్యుకేషన్ 82, సెకండరీ గ్రేడ్ టీచర్ 298 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చూపారు. అలాగే ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి గణితం 1, ఫిజికల్ సైన్స్ 1, బయలాజికల్ సైన్స్ 1, ఎస్‌జీటీ 1, అలాగే జువైనల్ వెల్ఫేర్‌కు సంబంధించి ఎస్‌జీటి 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా రాష్ట్రస్థాయిలో డిజేబుల్డ్ పాఠశాలలో భర్తీ చేయనున్న 31 పోస్టులు, జోన్ 4 పరిధిలో (ఉమ్మడి కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల పరిధి) ఏపీఆర్ఎస్, ఏపీఎంఎస్, ఏపీఎస్‌బ్ల్యూ, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ (గురుకులం) విభాగంలో 682 పోస్టులు భర్తీలో జిల్లా కేటాయింపు ప్రకారం మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్ విడుదలలో వచ్చే అవకాశం ఉంది.

● మెగా డీఎస్సీ -2025 పరీక్ష షెడ్యూల్

నోటిఫికేషన్ జారీ సమాచార బులెటిన్ ప్రచురణ:	20.04.2025
ఆన్‌లైన్ ద్వారా ఫీజులు చెల్లింపు, అప్లికేషన్ గడువు:	20.04.2025-15.05.2025
మాక్ టెస్ట్	20.05.2025
హాల్‌టికెట్లు డౌన్‌లోడ్:	30.05.2025 నుంచి
పరీక్షలు	06.06.2025 - 06.07.2025 వరకు
ప్రాథమిక కీ విడుదల:	అన్ని పరీక్షలు పూర్తైన రెండో రోజున
అభ్యంతరాల స్వీకరణ:	ప్రాథమిక కీ విడుదల అనంతరం ఏడురోజుల పాటు
తుది కీ విడుదల:	అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజులకు
మెరిట్ జాబితా విడుదల:	తుది కీ విడుదలైన ఏడు రోజుల తర్వాత

అభివృద్ధి ప్రదాత చంద్రన్న

● మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి



చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్‌రెడ్డిలు

బద్వేలుటౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిధి, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబునాయుడని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి బొజ్జా రోశన్నలు అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజల నడుమ భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నాక్యాంటీన్ సమీపంలో, ఆర్టీసీ బస్టాండు ఆవరణలో, అనాథ శరణాలయాల్లో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయం స్ఫూర్తిదాయకమని, రాష్ట్రం అభివృద్ధివైపు పరుగులు పెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, సీనియర్ న్యాయవాది బీవీఎన్ ప్రసాద్, మిత్తికాయల రమణయాదవ్, టీడీపీ రూరల్ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్‌రెడ్డి, మాచుపల్లె క్రిష్ణారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుర్రుమన్న సూరీడు

● అత్యధికంగా ముద్దనూరులో 42.3, బద్వేలులో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

కడప (కలెక్టరేట్), ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆదివారం భానుడి భగభగలతో ఎండలు మండాయి. జిల్లాలో 36 మండలాలు ఉండగా అందులో 28 మండలాల్లో 40డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అందులో అత్యధికంగా ముద్దనూరు మండలంలో 42.3 డిగ్రీలు, బద్వేలు మండలంలో 42 డిగ్రీల వరకు నమోదైంది. ఈ వేసవి ఆరంభం నుంచి అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. కాగా మంగళ, బుధవారాల్లో ఇంతకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ మేరకు ఏపీ విపత్తుల శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కాగా యర్రగుంట్ల, కమలాపురంలో 41.7, కడప, పెండ్లిమర్రిలో 41.5, అట్లూరులో 41.4, పెద్దముడియంలో 41.3, వేంపల్లి, సింహాద్రిపురంలో 41.1, జమ్మలమడుగు 41, వల్లూరు 40.3, తొండూరు, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో 40.5 డిగ్రీలు, రాజుపాలెం 40.2 పోరుమామిళ్ల 40.4, ఖాజీపేట 40.3, కలసపాడు 40.4, దువ్వూరు 402, గోపవరం 40, సీకేదిన్నె 40.5, చెన్నూరు 40.5, చాపాడులో 40.6, చక్రాయపేట 40.1, బి.కోడూరు 40.3, డిగ్రీల ఉష్ణో గ్రతలు, వేడిగాలులతో ఉక్కపోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మిగతా మండలాల్లో ఉష్ణోగ్రతలు 38.9 నుంచి 39.9 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

పిడుగుపాటుకు యువకుడి మృతి



ఒత్తిడిని తగ్గించేందుకు విశ్రాంతి రూములు

● ఏడీఆర్ఎం సుధాకర్

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): లోకో పైలట్స్‌కు, గార్డ్స్‌కు ఒత్తిడిని తగ్గించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విశ్రాంతికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు గుంతకల్ రైల్వే ఏడీఆర్ఎం సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఎర్రగుంట్లలో ఉన్న రన్నింగ్ రూమును ఎస్ఎంఆర్ మోహన్‌రెడ్డి, సీనియర్ డీఈఈ వీరయ్య ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రన్నింగ్ రూంలోని ఏర్పాట్లును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ 8గంటల పాటు పైలట్స్ అవిశ్రాంతంగా పనిచేస్తుంటారని, వారిని ఒత్తిడి నుంచి దూరం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 2022లో రూ.97 లక్షలతో కింది ఫ్లోర్‌ను నిర్మించామని, సిబ్బంది మరింత పెరగడంతో రూ.1.37 లక్షలతో ఫస్ట్ ఫ్లోర్ నిర్మించామన్నారు. మంచి ఆహారం, యోగా, గార్డెనింగ్, రీడింగ్ రూం, ఏసీతో కూడిన సపరేట్ బెడ్, పార్కు, ఫుట్‌మసాజ్, సెమినార్ హాలు, వాహనాలు ఆపుకునేందుకు పార్కింగ్ ప్లేస్ వంటివి వారికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎర్రగుంట్లలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పొడిగింపును రూ.60 లక్షలతో ఏర్పాటు చేశామని, అది జూన్ నాటికి పూర్తవుతుందన్నారు. మరిన్ని సౌకర్యాలు కూడా కల్పించబోతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ క్రూ కంట్రోలర్ సద్దుసాహెబ్, ఏడీఈఎన్ రాధాక్రిష్ణ, ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాసులు, చీఫ్ లోకో ఇన్‌స్పెక్టర్ బాబాజాన్, మధుసూదన్, వీఎస్ రాజు, సీసీఐ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి

పులివెందుల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోత): రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముస్లింల వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని, ఇటీవల పులివెందులకు వచ్చిన అవినాష్‌రెడ్డిని కొందరు ముస్లింలు ప్రశంసించినట్లు తెలిపారు. వైసీపీ పార్లమెంటులో ఒకలా, రాజ్యసభలో ఒకలా వ్యవహరించిన తీరు అందరికీ తెలుసన్నారు. ఎన్‌డీఏ భాగస్వామి అయిన టీడీపీ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. కానీ ఇందులో ముస్లింలకు ఇబ్బంది కలిగించే మూడు అంశాలను టీడీపీ తరఫున సవరణ చేయాలని పార్లమెంటులోనే కోరామన్నారు.

నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

● డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

కడప(కలెక్టరేట్), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)ను సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవనంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారులు తమ సమీపంలోని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా తమ అర్జీలు సమర్పించి పరిష్కారం పొందవచ్చన్నారు. అలాగే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం సోమవారం ఉదయం 9-30 నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తున్నామని, సమస్యలను 08562-244437కు ఫోన్ ద్వారా తెలపవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

సదరం చుట్టూ రాబందులు

● రూ.30వేలు ఇస్తే పింఛన్ ఇప్పిస్తామంటున్న కేటుగాళ్లు

● వికలత్వ పరీక్షలతో బెంబేలెత్తుతున్న అక్రమ పింఛన్‌దారులు

రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లు పొందుతున్న వారికి అంగవైకల్య నిర్ధారణ పరీక్షలు సాగుతున్నాయి. సదరం క్యాంప్ పేరుతో సాగుతున్న ఈ పరీక్షలతో దొంగ సర్టిఫికెట్ల ద్వారా పింఛన్లు పొందుతున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. దీంతో సదరం క్యాంప్ చుట్టూ రాబందులు ముసురుకున్నాయి. డబ్బులిస్తే సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తామంటూ వల విసురుతున్నాయి. దీంతో డబ్బులు ఇవ్వకపోతే తమకు సర్టిఫికెట్ రాదేమో అని నిజమైన లబ్ధిదారులలో కూడా ఆందోళన నెలకొంది.



పులివెందుల సదరం క్యాంపులో పరీక్షిస్తున్న డాక్టర్



పులివెందులలో సదరం క్యాంప్‌నకు హాజరైన పెన్షనర్లు

పులివెందుల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం పింఛన్ మొత్తం పెంచేసింది. వికలాంగులకు గత ప్రభుత్వంలో రూ.3,000 ఉన్న పింఛన్‌ను ఈ ప్రభుత్వం రాగానే రూ.6,000కు పెంచింది. దీనితో వికలాంగులు ఎంతో ఆనందపడ్డారు. కానీ ఏ వైకల్యం లేకుండానే దొంగ సర్టిఫికెట్లతో చాలామంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నారని చాలా రోజులుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విమర్శలతో ప్రభుత్వం నిజమైన వికలాంగులకు మాత్రమే పింఛన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. దీనితో ఆయా నియోజకవర్గాల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేసి వికలాంగ పింఛన్లు తీసుకుంటున్న వారికి స్లాట్ కేటాయించి ఒక్కొక్కరికి నిర్ధారణ పరీక్షలు చేపట్టింది. ఫిబ్రవరి నుంచి సదరం క్యాంప్‌లు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పులివెందులలో నిర్వహిస్తున్న సదరం క్యాంపు ద్వారా ఇప్పటి వరకు దాదాపు ఆరువేలమంది పింఛన్‌దారులను వైద్యులు పరిశీలించారు. వారానికి మూడు రోజుల పాటు ఈ పరీక్షలు సాగుతున్నాయి.

నకిలీ పింఛన్‌దారుల్లో గుబులు

ప్రభుత్వం సదరం క్యాంపులతో వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తుండటంతో.. గతంలో డబ్బులిచ్చి దొంగ సర్టిఫికెట్లు పొంది పింఛన్ తీసుకుంటున్న వారిలో గుబులు రేగుతోంది. గత ప్రభుత్వంలో రూ.10వేల నుంచి రూ.30వేల వరకు చెల్లించి నకిలీ సర్టిఫికెట్లు పొందినట్లు తెలుస్తోంది. వీరందరికీ ఇప్పుడు పింఛన్ పోతుందేమోననే భయం పట్టుకుంది. ఫలానా రోజు పరీక్షలకు రావాలని స్లాట్ కేటాయించి వారికి ఫోన్ ద్వారా చెప్పిన రోజునుంచే మళ్లీ డబ్బులు ఇచ్చి సర్టిఫికెట్లు పొందే దారులేమైనా ఉన్నాయా అని వెతికే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఇదే అదునుగా సదరం క్యాంప్ వద్ద కొందరు బ్రోకర్లు రాబందుల అవతారం ఎత్తారు. డాక్టర్ల వద్ద పరీక్షలు చేయించుకుని బయటకు వచ్చిన వారిని కలిసి రూ.30వేలు ఇస్తే సర్టిఫికెట్టు మళ్లీ మీకు వచ్చేలా చేస్తామని చెబుతున్నారు. దీనికి కొందరు మొగ్గు చూపుతున్నారు. సదరం క్యాంప్ బయటే ఈ వ్యాపారం సాగుతుండటంతో నిజమైన లబ్ధిదారులు కూడా పింఛన్ పోతుందేమో.. తాము కూడా డబ్బులు ఇవ్వకపోతే సర్టిఫికెట్ ఇవ్వరేమో అనే పరిస్థితికి వచ్చారు.

పక్కాగా పరీక్షలు

నకిలీ వికలాంగ పింఛనుదారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకుంది. పకడ్బందీ ప్రణాళికతో ప్రత్యేక ఫారంలో వారి వివరాలు ముందే నమోదు చేసుకోవడంతో పాటు వారికి వైకల్యం ఏమేర ఉందనే పరీక్షలు క్షుణ్ణంగా సాగుతున్నాయి. డబ్బుకు కక్కుర్తిపడి వికలాంగ సర్టిఫికెట్ ఇస్తే ప్రభుత్వం వారిపై కఠినంగా వ్యవహరిస్తుందనే భయం డాక్టర్లలోనూ ఉంది. దీంతో నిజమైన లబ్ధిదారులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రభుత్వ అధికారులే చెబుతున్నారు. ఇక నకిలీ విషయానికొస్తే.. రాబందుల నోటికి ఫలహారం ఇవ్వడం తప్ప వారికి ఎలాంటి ఉపయోగం ఉండదన్నది నగ్నసత్యం.

ఎవ్వరికీ డబ్బులు ఇవ్వొద్దు..

సదరం సర్టిఫికెట్ కోసం ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. గతంలో కొంతమంది ఇతర జిల్లాల నుంచి సదరం సర్టిఫికెట్లు తెచ్చుకున్నారు. దొంగ సర్టిఫికెట్లు పొందిన వారు ఉంటే ఇప్పుడు చేస్తున్న పరీక్షలలో తప్పకుండా బయటపడతాయి. పులివెందులలో ఫిబ్రవరి నుంచి సదరం క్యాంప్ జరుగుతోంది. ప్రతి 15రోజులకు ఒకసారి సదరం క్యాంపులో పని చేసే సిబ్బందిని మారుస్తున్నాం. ఎవరైనా డాక్టర్లు డబ్బుల కోసం అక్రమాలకు పాల్పడితే వారిని ఉద్యోగం నుంచి తొలగించడమే కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా సాగుతాయి.

- శ్రీనివాసులు, సూపరింటెండెంట్, పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి

వైభవంగా ముక్తిరామలింగేశ్వరస్వామి రథోత్సవం



ముక్తిరామలింగేశ్వరస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం సైకత లింగానికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి, చండీమాతకు, ఆది శంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రానికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. పూజల అనంతరం లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్రహోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం గంగా రాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామిని శోభాయమానంగా అలంకరించి రథంపై కొలువుదీర్చారు. పురవీధుల్లో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తుల శివనామస్మరణలతో పురవీధులు మారుమ్రోగాయి. డప్పు వాయిద్యాల సందడి, కోలాటం, కళాకారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ప్రొద్దుటూరు ఫస్ట్ అడిషనల్ జడ్జి కె.సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బంగారురెడ్డి, ఆలయ చైర్మన్ రాజారెడ్డి, కౌన్సిలర్ వంశీధర్‌రెడ్డి, టీడీపీ మాజీ సభ్యుడు టంగుటూరు మారుతీప్రసాద్, ఆలయ ఈవో శ్రీధర్, భక్తులు పాల్గొన్నారు.

కాశినాయన జడ్పీటీసీనా.. మజాకా..!

- ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తమ్ముళ్ల భూ కబ్జాపై ముమ్మర దర్యాప్తు
- నాడు 'ఆంధ్రజ్యోతి' చెప్పింది అక్షర సత్యం
- రెండ్రోజులుగా డ్రోన్‌లతో పరిశీలన
- ఆక్రమణ దారుల చెరలో 316 ఎకరాలు ఉన్నట్లు ప్రాథమిక నివేదిక
- కబ్జాభూముల్లో జలకళ బోర్లు, కరెంట్ సర్వీసుల గుర్తింపు
- మాజీ సైనికులంటూ బోగస్ పేర్లతో పాగా
- సహకరించిన అధికారులపై ఆరా

కాశినాయన ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కాశినాయన మండలంలో గత వైసీపీ ప్రభుత్వంలో భూ కబ్జాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. వంక, కొండ పొరంబోకులు, డీకేటీలు ఏది కంటబడినా కాజేయాలిందే అన్నట్లుగా సాగింది నాటి పాలన.. నాయనపల్లె సమీపంలోగల సర్వేనెంబర్ 128, 129(1),130లోగల దాదాపు 600 ఎకరాల కొండపొరం బోకు భూమి ఉంది. ఈభూముల్లో వైసీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కుటుంబీకులు కబ్జాకు తెరలేపారు. ఈవిషయం గత సెప్టెంబరులోనే ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చింది. నాటి అధికారులు నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఆభూముల్లో హెచ్చరిక బోర్డులు నాటి వదిలేశారే తప్ప కాపాడలేకపోయారు. ఈ ప్రభుత్వ భూములపై ఎమ్మెల్సీ గోవిందరెడ్డి తమ్ముడు జడ్పీటీసీ సత్యనారాయణరెడ్డి తన పెద్దనాయన కుమారుడు పెద్ద సత్యం రెడ్డిల కన్నుపడింది. అనుకున్నదే తడవుగా హెచ్చరిక బోర్డులు పీకేశారు. బోగస్ పత్రాలు సృష్టించి బినామీలతో ఆర్మీ పట్టాలు తయారు చేసి కబ్జాలకు పాల్పడ్డారు. పగలు రాత్రనక యంత్రాలతో చెట్లు పీకించి వందల ఎకరాలు చదు ను చేశారు. వారితోపాటు నాయనపల్లె క్రిష్ణయ్య కుటుంబీకులు, ఆర్ల చెన్నయ్య, తోడేటి ప్రసాద్, కాశయ్య, సర్వేశ్వర్‌రెడ్డి మరి కొంతమంది భూములు ఆక్రమించు కు న్నారు. నాయనపల్లె సమీపంలోని సాలెన్ చెరువు, అడవుల్లోకి పశువులు మేతలకు పోయేదారులను సహితం వదలలేదు. ఇంత జరుగుతున్నా నాటి అధికారులు అటువైపు కన్నెత్తి చూసే సాహసం చేయలేకపోయారు. గత ఐదేళ్ల కాలంలో వారికి నచ్చిన వ్యక్తిని డీటీగా వేయించుకోవడం అతనికే తహసీల్దారుగా అదనపు బాధ్యలు ఇప్పించుకోవడం మాట వినకపోతే నయానో భయానో పనులు చక్కబెట్టుకొచ్చారు. ఈ భూదందాపై స్థానికులు, అధికారులు ఏమిచేయలేక చేతులెత్తేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారి భూ కబ్జాలపై స్థానికులు జిల్లా అధికారులకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాలతో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ రంగంలోకి దిగారు. పండుగలు సెలవులు పక్కన బెట్టి గత మూడు నాలుగు రోజులుగా రెవెన్యూ అధికారులు నాయనపల్లె సమీపంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను పరిశీలించారు. దాదాపు 316 ఎకరాలు కబ్జా అయిందని అధికారులు తేల్చారు. 316 ఎకరాలు కబ్జా అయినట్లు ప్రాథమిక నివేదిక జిల్లా అధికారులకు ఇచ్చామని.. ఆదివారం కూడా డ్రోన్ సాయంతో సమగ్ర సర్వే చేస్తున్నామని.. కబ్జా ఈవిస్తీర్ణం మరింత ఎక్కువగా ఉంటుందని తహసీల్దారు వెంకటసుబ్బయ్య తెలిపారు. అధికారుల పరిశీలనలో ప్రభుత్వ భూముల్లో జలకళ బోర్లు తవ్వించడం, పెద్ద ఎత్తున అడవుల్లో కరెంట్ లైన్‌లు లాగడం, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం లాంటివి గుర్తించారు. ఇవి ఎలా జరిగాయి ఇందుకు ఎవరు సహకరించారు.. ఇంత జరుగుతుంటే అప్పటి తహసీల్దారులు ఇతర రెవెన్యూ అధికారులు, ట్రాన్స్‌కో సిబ్బంది ఏం చేస్తున్నారు.. కబ్జాదారులకు ఎవరెవరు సహకరించారు.. ప్రభుత్వ పథకాలకు కబ్జాఅయిన భూములను ఎలా వర్తింపజేశారు.. అన్న విషయంపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈప్రభుత్వ భూముల్లో చాలా వరకు అరటి తోటలు సాగులో ఉండటం గమనార్హం.



కబ్జాకు గురైన భూముల్లో డ్రోన్‌తో సర్వే చేస్తున్న అధికారులు



నాయనపల్లె సమీపంలో ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్

హాస్పిటల్ సిబ్బందిపై మండిపడ్డ ఎమ్మెల్యే



ఆసుపత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణచైతన్య రెడ్డి

కమలాపురం రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కమలాపురం ప్రభుత్వాసుపత్రిలో విధి నిర్వహణలో ఉండాల్సిన సిబ్బంది కంటే తక్కువ ఉండడంతో ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజలు ఇచ్చే జీతాలు తీసుకుంటూ వైద్యం చేయాల్సిన వైద్య సిబ్బంది వారిని గాలికి వదిలేసి రిజిస్టర్లలో సంతకాలకే పరిమితం కావడాన్ని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మొదటిసారిని ఇలా మళ్లీ పునరావృతం అయితే అధికారులకు తెలిపి చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా బ్రెడ్లు, పండ్లు రోగులకు పంపిణీ చేసేందుకు ఆదివారం ఎమ్మెల్యే ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యం కోసం ప్రజల పట్ల కొందరు దురుసుగా కూడా ప్రవర్తిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని.. అలాంటి వారిని ఉపేక్షించేది లేదదన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభి వృద్ధి చేయాలని ధ్యేయంతో తాము పనిచేస్తుంటే... ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ, టీడీపీలు రాష్ట్రానికి రాహు కేతువులు

- పీసీసీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి

కడప కలెక్టరేట్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వైసీపీ, టీడీపీలు రాహు కేతువులుగా దాపురించాయని, దొందూ-దొందేనని రాజ్యసభ మాజీ సభ్యుడు, పీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ తన పాలనలో అరచేతిలో వైకుంఠం చూపి తే... చంద్రబాబు కైలాసం చూపిస్తు న్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుంచి నిప్పుల పొయ్యిల పడ్డట్లుగా తయారైందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా, అరాచక, ఆటవిక, మద్యం, డ్రగ్స్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా తయారు చేసి వెళ్లి పోయిందన్నారు. ఇక చంద్రబాబు పనితీరు అందుకు భిన్నం కాదని.. మండలానికి నాలుగు మద్యం షాపు లు, బెల్టుషాపుల హోరు సాగుతోందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్లు అదనపు భారం మోపిం దని, సూపర్ సిక్స్ హామీలు ఫ్లాప్ అయ్యా యని, నిరుద్యోగ భృతి ఎక్కడంటూ విమ ర్శించారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి సీమలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రె స్ కమిటీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, ప్రసా ద్‌గౌడ్, ఏకాదశి రెడ్డి, సంఘ సేవకులు సయ్యిద్ సలావుద్దీన్, రాష్ట్ర మాజీ నేతలు సత్తార్, సుబ్బారెడ్డి, శ్యామలమ్మ పాల్గొన్నారు.

పిడుగుపాటుకు యువకుడు మృతి



భాను ఓబులేసు మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు

పెద్దముడియం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చిన్నముడియం గ్రామ శివారులో పంట పొలంలో ఆదివారం మధ్యాహ్నం 4గంటల ప్రాంతంలో పిడుగుపాటుకు భాను ఓబులేసు (22) అనే యువకుడు మృతి చెందాడు. జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడు గ్రామానికి చెందిన దండు నాగసుబ్బరాయుడు అతని కొడుకు భాను ఓబులేసులు తమ పొలంలో సాగు చేసిన కొర్రపంటకు నీరు పెట్టేందుకు ఆదివారం ఉదయం వచ్చారు. మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత పని చేసుకుంటుండగా ఒక్కసారిగా గాలి, వాన రావడంతో ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఆ సమయంలో సమీపంలోని పొలం గట్టు వద్ద పిడుగు పడడంతో భాను ఓబులేసు అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలో ఉన్న తండ్రి కొడుకు చనిపోయి ఉండడం చూసి బోరున విలపించారు. విషయం బంధువులకు తెలపడంతో వారు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కన్నీంటి పర్యంతమయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

ద్విచక్రవాహనం అదుపు తప్పి... ఇద్దరు మృతి




రఘాన్సీ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



నరసింహ (ఫైల్‌ఫొటో)

బద్వేలుటౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లె ఫారెస్ట్ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. బద్వేలు నియోజకవర్గ పరిధిలోని అట్లూరు మండలం ముత్తుకూరు గ్రామానికి చెందిన మల్లి రామసుబ్బమ్మ, యానదయ్య కుమారుడు నరసింహ(26), బద్వేలు పట్టణ పరిధిలోని రూపరాంపేట ప్రాంతానికి విజయమ్మ శివ దంపతుల కుమార్తె రఘాన్సీ (25)లు ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో మృతి చెందారు. మృతులు ఇరువురూ శనివారం తమ స్నేహితులతో కలసి పంక్షన్‌కు వెళుతున్నామంటూ చెప్పి వెళ్లారు. ఆదివారం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం కదిరి నాయుడుపల్లె ప్రధన రహదారిలోని ఫారెస్ట్ ప్రాంతంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి రఘాన్సీ అక్కడికక్కడే మృతి చెందగా, కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నరసింహులును బాటసారులు 108వాహనం ద్వారా బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలిం చగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతులు ఇరువురూ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహించేవారు. నరసింహులుకు 8 నెలల క్రితం రాజుపాలెంకు చెందిన కళ్యాణితో వివాహం జరిగింది. దీంతో ఇరువురి కుటుంబాల్లో విషాధచాయలు అలుముకున్నాయి.

విగ్రహ ప్రతిష్ఠలో అపశ్రుతి



ఖాజీపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తుడమలదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన అంకాళమ్మ విగ్రహ ప్రతిష్ఠలో అపశ్రుతి చోటుచేసుకుంది. గుడిని ప్రారంభించి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం గరుడస్తంభం క్రేన్ సహాయంతో ఏర్పాటు చేస్తుండగా ఒక్కసారిగా రెండు ముక్కలై గుడిపై ఒక ముక్క, మరో భాగం నిటారుగా నిలవడంతో భక్తులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ రాంగోవిందురెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నందిపల్లెలో ఘర్షణ

వేంపల్లె, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిపల్లెలో ఆదివారం రాత్రి ఘర్షణ చోటు చేసుకుంది. నందిపల్లెకు చెందిన మున్వర్ ఇంటి వద్దకు పంచాయతీ నెపంతో వీరపునాయునిపల్లె మండలానికి చెందిన చిన్న బాదుల్లా, పెద్దబాదుల్లాతో పాటు వేంపల్లెకు చెందిన టీడీపీ నాయకుడు అబ్దుల్ వెంట పలు పురు యువకులు వెళ్లారు. ఈ సందర్భంగా వాదోపవాదాలు జరిగి మున్వర్‌తో పాటు బావ, అక్క సలీమ మీద దాడి చేశారు. ఈ ఘటనలో సలీమకు చేయి విరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్దఎత్తున చేరుకోవడంతో అక్కడకు వచ్చిన అల్లరి మూక పరారైంది. విషయం తెలుసుకున్న ఎస్ఐలు రంగారావు, తిరుపాల్‌నాయక్‌లు ఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని అదు పులోకి తెచ్చారు. కాగా, దాడిచేసేందుకు వచ్చిన వారిని వదిలివేసిన ఎస్ఐ తీరుపై గ్రామస్థులు అసంతృప్త వ్యక్తం చేశారు.

ఉప మండలాధ్యక్షుడిపై కేసు నమోదు

మైదుకూరు రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్ర జ్యోతి): మైదుకూరు ఉప మండలాధ్యక్షుడు ఊటకూరు రఘురామిరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. తువ్వపల్లెకు చెందిన ఓ మైనర్ బాలికకు రఘురామిరెడ్డి ఆశ్రయం ఇచ్చి వివాహం చేయాలని చూశారు. ఈ మేరకు బాలిక తల్లి ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు ఆదివారం రఘురామిరెడ్డిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరచినట్లు ఎస్ఐ తెలిపారు.

జూన్, జూలైలో వైవీయూ స్నాతకోత్సవాలు

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయం 11, 12, 13, 14వ స్నాతకోత్సవాలను జూన్, జూలై నెలల్లో నిర్వహిస్తున్నట్లు వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కేఎస్‌వీ కృష్ణారావు వెల్లడించారు. ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస రావు తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలి పారు. వివరాలకు హెచ్‌టీటీపీ: //కాన్వకేషన్.వైవీయూఎగ్జామ్స్.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

- 75కేజీల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీటెక్ రవి



కేక్ కట్ చేసి బీటెక్ రవికి తినిపిస్తున్న ఆయన సతీమణి లత

పులివెందుల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పులివెందులలో కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం చంద్రబాబునాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని పులివెందుల టీడీపీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఉదయం 9.30గంటల ప్రాంతంలో టీడీపీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి), బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డిలు కలిసి 75కేజీల భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీటెక్ రవి సతీమణి లత కేక్ కట్ చేసి బీటెక్ రవికి తినిపించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు ఆశాకిరణం లాంటివాడన్నారు. ఆయన చేపట్టిన అనేక సంస్కరణలు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రఘునాథరెడ్డి, వెంకటరామిరెడ్డి, సంజీవరెడ్డి, సిద్దారెడ్డి, సంహాద్రిపురం మార్కెట్ కమిటీకి ఎంపికైన రామసూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఉద్యోగులకు త్వరలో ఇంటిస్థలాలు

- ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు

కడప, కలెక్టరేట్, ఏప్రిల్ 20, (ఆంధ్రజ్యోతి): ఎన్జీవో సంఘంలో దీర్ఘకాలంగా సభ్యత్వం ఉండి, ఇంకా ఇంటి స్థలాలు రాని ఉద్యోగులకు ఇంటి స్థలాలు వచ్చేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలో ఎన్జీవో కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయంలో ఆసంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ స్థలం రాని సభ్యులకు ఇంటి స్థలాలు ఖచ్చితంగా సాధించి అర్హులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి రవికుమార్, హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కొండారెడ్డి, డైరెక్టర్లు, అధ్యక్ష, కార్యదర్శులు, రిటైర్డ్ ఉద్యోగులు, సభ్యులు పాల్గొన్నారు.

వేడుకగా మారెమ్మతల్లి జాతర

- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నిండుకుండ బోనాలు

కడప కల్చరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నగర 49వ డివిజన్ ఆలంఖాన్ పల్లెలో వెలసిన మారెమ్మతల్లి ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భాన్ని పుర స్కరించుకుని ఆదివారం జాతర మహోత్సవం వేడుకగా జరిగింది. తెల్ల వారుజాము నుంచే అమ్మవారికి భక్తి శ్రద్ధలతో నిండుకుండ బోనాలు సమ ర్పించి మొక్కుబడులు చెల్లించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఆలయానికి చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారిని శరణు కోరారు. అనంత రం ఆలయ కమిటీ సభ్యుడు రెడ్డిచెర్ల జయరామిరెడ్డి పిలుపుమేరకు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు, టీడీపీ యువ నాయకుడు జి.మన్‌మోహన్‌రెడ్డి ఆలయా నికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో వారు పాల్గొన్నారు.



నిండుకుండ బోనాలను సమర్పిస్తున్న మహిళలు

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు

జాతర సందర్భంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి గ్రామంలో న్యూ కేటగిరీ విభాగం వృషభరాజములచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఇందులో ఆలంఖాన్‌పల్లెకు చెందిన రెడ్డిచెర్ల వెంకటరామిరెడ్డి ఎడ్లు ప్రథమ విజేతగా నిలిచి రూ.50వేలు, రూకవారిపల్లెకు చెందిన విద్య ఓబుల్‌రెడ్డి ఎడ్లు ద్వితీయ విజేతగా నిలిచి రూ.40 వేలు, బాలయ్యగారిపల్లెకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఎడ్లు తృతీయ విజేతగా నిలిచి రూ.30 వేలు, నాల్గవ విజేతగా సతీష్ కుమార్‌రెడ్డి, ఐదవ విజేతగా విశ్వనాథరెడ్డి, ఆరవ విజేతగా రామక్రిష్ణారెడ్డి ఎడ్లు నిలిచాయి. వారికి నగదు బహుమతులు అందించారు. అనంతరం సాయంత్రం అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన కోలాటం ప్రజలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

మల్లేలలో వైభవంగా ఇమాంబీ మాత ఉరుసు

పులివెందుల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తొండూరు మండలంలోని మల్లేల గ్రామంలో ఇమాంబి మాత ఉరుసు వైభవంగా సాగింది. ఆదివారం ఈ ఉరుసుకు మండలంలోని ప్రజలే కాకుండా ప్రొద్దుటూరు,ఎర్రగుంట్ల, కడప, తాడిపత్రి తదితర ప్రాంతాల నుంచి ముస్లింలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ ఉరుసు కార్యక్రమం శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు సాగింది. శనివారం గంధోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉరుసు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవంలో ముస్లింలే కాకుండా హిందువులు, ముస్లింలు కలిసి ఈ కార్యక్రమాన్ని దర్గా కమిటీ ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించారు. కాగా మూడుముక్కలాట నాలుగు కౌంటర్లలో గ్యాంబ్లింగ్ సాగింది.

చెట్టు కూలి 20 మేకలు మృతి



సీకేదిన్నె, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మేకలపై చెట్టు కూలి పడడంతో దాదాపు 20 మేకలు మృతిచెందినట్లు మేకల కాపరి గోమిలమ్మ తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగు సుగాలిబిడికి చెందిన గోమిలమ్మ మేకలు చెట్టు కింద ఉన్నాయని ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో గాలీవాన ఉధృతంగా రావడంతో చెట్టు ఒక్కసారిగా నేలకూలింది. దీంతో చెట్టు మేకల మందపై పడి 20 కిపైగా మృతిచెందాయని దాదాపు రూ.2 లక్షలకుపైగా నష్టం వాటిల్లిందన్నారు. గాలీవానకు గ్రామంలో కొన్ని ఇళ్లపై రేకులు కూడా ఎగిరిపోయాయని స్థానికులు తెలిపారు.

వైసీపీకి సిమెంట్ యాజమాన్యాల వత్తాసు

● ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి



కడప (మారుతీనగర్), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): యర్రగుంట్ల పరిధిలో గల సిమెంట్ యాజమాన్యాలు వైసీపీ నాయకులకు వత్తాసు పలుకుతున్నాయని, నిబంధనలకు తిలోదకాలిస్తూ కార్మికుల న్యాయమైన హక్కులను కాలరాస్తున్నాయని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కడప ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిమెంట్ కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగుల నియామకాలలో స్థానికులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఆ విషయంలో కూడా వైసీపీ నాయకులు చెప్పిన వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఆరోపించారు. సిమెంట్ బస్తాల రేట్ల విషయంలో మన జిల్లాలో ఒక్కో బస్తాపై 40 రూపాయలు ఎక్కువగా, పొరుగు జిల్లాలలో తక్కువ వ్యత్యాసంతో అమ్మకాలు సాగుతున్నాయన్నారు. నా నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే సిమెంట్ యాజమాన్యాలు సాగిస్తున్న అవినీతిపై పోరు సాగిస్తున్నానని అన్నారు. తనది తప్పని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తేల్చి చెప్పారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

వేంపల్లె, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి తెలిపారు. పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆరోగ్య ఖర్చులకు మంజూరైన చెక్కులను ఆదివారం వేంపల్లెలో ఆమె పంపిణీ చేశారు. రామడుగు పుల్లయ్యకు రూ.63వేలు, నాగతులసిరెడ్డి కుటుంబానికి రూ.30వేల చెక్కులను పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు జీవీ రమణ, పట్టణ అధ్యక్షుడు ఆర్వీ రమేష్, డాక్టర్ సుబ్బారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, బొజ్జ మైసూరారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'మౌలిక వసతుల రూపకల్పనే ప్రభుత్వ ధ్యేయం'

వల్లూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పాఠశాల, కాలేజీల్లో మౌలిక వసతుల రూపకల్పనే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యేక్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన వల్లూరులోని కేజీబీవీ వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టనున్న కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలకు భూమిపూజ ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, కేజీబీవీ ఉపాధ్యాయులు, ఎస్ఎస్ఏ ఇంజనీర్లు, నాయకులు ఓబుల్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, వీరారెడ్డి, రాఘవరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఓబులేసుయాదవ్, కాంట్రాక్టరు భాస్కర్‌రెడ్డి, మధు, నాగసుబ్బారెడ్డి, క్రిష్ణయ్య పాల్గొన్నారు.

'ప్రధానిని విమర్శించే స్థాయి రవిశంకర్‌రెడ్డికి లేదు'

చెన్నూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో, దేశంలో కమ్యూనిస్టులు క్రమేపీ కనుమరుగవుతున్నందున ఆర్‌సీపీ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షాలను విమర్శించే స్థాయి, అర్హత లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మాదినేని రామసుబ్బయ్య అన్నారు. చెన్నూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపిందని, చట్టం చేసిందని, అందులో ముస్లింలకు ఎలాంటి అన్యాయం జరిగే ప్రసక్తిలేదని వారి ఆస్తులు పదిలంగా ఉంటాయన్నారు. అయితే దానిపై అవగాహన లేక ఏదో ముస్లింల మెప్పు కోసం ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేదిలేదన్నారు.ఏదేదో మాట్లాడితే సహించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడేటప్పుడు మీ భాష పద్ధతిని మార్చుకో, అలా కాకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే మాత్రం సహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీనేతలు రెడ్డిప్రసాద్, సరోజినమ్మ, అతికారి రవికుమార్, గాడి భాస్కర్ పాల్గొన్నారు.

సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

కడప కల్చరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జగద్గురు ఆది శంకరాచార్య జయంతిని పురస్కరించుకుని కడప నగర బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో వచ్చే మే 2వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి నగర ఆకుల వీధిలో ఉన్న రాజరాజేశ్వరీదేవి ఆలయంలో బ్రాహ్మణ వటువులకు తలపెట్టిన సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగర బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పిడతల గోపాలకృష్ణశర్మ, బ్రాహ్మణపల్లి చంద్రమౌళిశర్మ, వారణాసి శ్రీధర్‌శర్మ కోరారు. ఆ మేరకు ఆదివారం స్థానిక శ్రీ రాజరాజేశ్వరీదేవి దేవస్థానంలో కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో నగర బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు సాయిమిత్ర, చరణ్, సొట్టు సాంబమూర్తి, కైపా కిశోర్, జగదీష్, ప్రసాదరావు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం







చంద్రబాబు జన్మదిన వేడుకలలో కడప ఎమ్మెల్యే మాధవి, కమలాపురంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి, వేంపల్లిలో కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

కడప (మారుతీనగర్) ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు సారథ్యంలో ఆర్టీసీ ప్రగతి రథచక్రాలు పురోగతి దిశగా పరుగులు తీయడం తథ్యమని తెలుగుదేశం పార్టీ కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి అన్నారు. చంద్రబాబు 75వ జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ ముఖ ద్వారంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు బి. హరిప్రసాద్, దుర్గాప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తొలుత చంద్రబాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ కడప డిపో ఉద్యోగులు ఎస్.శ్రీనివాసులు, పి.సి.శేఖర్, ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.గౌస్‌బాషా, ఎన్‌హెచ్‌ఆర్‌సీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. కమాల్‌బాష, టీడీపీ నాయకులు బొమ్మిశెట్టి చంద్రశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కమలాపురం..: నవ్యాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నగర పంచాయతీ పరిధిలో క్షేత్రాలయంలో అన్నదాన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇందిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ జిల్లా మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్‌బాషా, వాసుదేవరెడ్డి, రాఘవరెడ్డి, దివాకర్‌రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, మల్లేశ్‌రాయల్, ధర్మారెడ్డి, మస్తానయ్య, శంకరయాదవ్, శంకర్‌రెడ్డి, నారాయణ, జారారెడ్డి, దాదిరామయ్య, చిన్నసుబ్బారెడ్డి, మల్లికార్జునశెట్టి, సీమోన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వల్లూరు..: సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరిగెత్తిస్తున్నారని ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన కమలాపురం ఇన్‌చార్జి వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి ఓబుల్‌రెడ్డి, సదాశివారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామక్రిష్ణారెడ్డి, ఓబులేసు యాదవ్,సునీల్‌కుమార్‌రెడ్డి, మధు సూదనరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లె, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయమని హెచ్‌ఎల్‌సీ చైర్మన్ జోగిరెడ్డి, టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథ రెడ్డి, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ బాలస్వామిరెడ్డి తెలిపారు. వేంపల్లెలో చంద్రబాబు 75వ జన్మదినం పురస్కరించుకొని టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మండల కన్వీనర్ మునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, మాజీ సర్పంచు శ్రీరామిరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, మైనార్టీ నాయకులు షరీఫ్, మహమ్మద్, అబ్దుల్, ఎస్‌టీ షరీఫ్, జబీఉల్లా, బీజేపీ మహిళా నాయకురాలు సుష్మ,బీసీ నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వికాస్ హరికృష్ణ, మాజీ కార్పొరేటర్ సరస్వతమ్మ



టీఎన్‌ఎస్‌ఎఫ్ నేతల సంబరాలు



వేములలో...

చెన్నూరు..: సీఎం చంద్రబాబు 75వ జన్మదిన సందర్భంగా స్థానిక పాత బస్టాండులో మండల నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనరు విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ రామకోటిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు మన్యం మోహన్‌రెడ్డి, రామనచంద్ర ఓబుల్‌రెడ్డి, మైనార్టీ నేత షబ్బీర్‌హుస్సేన్, సీనియర్ టీడీపీ నేతలు భవానీ ఆచారి, సంజీవపవన్, సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చిన్నయ్య, నీటి సంఘం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రైతు కార్యదర్శి అతికారి విశ్వం, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ వీరారెడ్డి, ఎస్సీసెల్ నేతలు కొండాల చిన్నయ్య, సుదర్శన్, రాంబాబు, డాక్టర్ పిచ్చయ్య పాల్గొన్నారు.

పెండ్లిమర్రి..: సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. పార్టీనాయకులతో కలిసి కేకును కట్ చేసి సంబరాలు జరుపుకొని అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గంగిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చంద్ర ఓబుల్‌రెడ్డి,పార్టీ నాయకులు సారథి రెడ్డి,నారాయణరెడ్డి,శ్రీనివాసుల రెడ్డి,అయ్యా వారు, నాగభూషణం,మహేంద్ర,రఘు, ఆరవేటి శ్రీను,కేపీ నరసంహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేట..: సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను చక్రాయపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక ల్లో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి, చక్రాయపేట మండల ఇన్‌చార్జి మహేశ్వర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, జోగిరెడ్డి చేతుల మీదుగా కేక్‌లు కట్ చేశారు. తొలుత మాఊళ్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయం ప్రారంభమై 41 రోజులు కావడంతో గ్రామంలో అమ్మవారికి బోణాలు సమర్పించి విందులు నిర్వహించారు. చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం బాలతిమ్మయ్యగారిపల్లె, గొంది, చిలేకాంపల్లె, హరిజనవాడ, మారెళ్లమడక, చక్రాయపేట, బురుజుపల్లె, దేవరగుట్టపల్లె, నాగులగుట్టపల్లె, గడ్డంవారిపల్లె తదితర ప్రాంతాలలో బీటెక్ రవి కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పట్టెం అశోక్, మెడికల్ స్టోర్ ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర, శంకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, గణేష్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రసాదరెడ్డి, ఆనంద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వరికుంటపల్లె గ్రామంలో పర్యటించి అక్కడ నీటి సమస్యను పరిష్కరంచేందుకు కృషిచేశారు.

సీకేదిన్నె..: మండలంలో సీఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి కృష్ణారెడ్డి, మోహన్ బాబు, పీరూప్రసాద్, భాస్కర్‌రెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు.

కడప ఎర్రముక్కపల్లె..: కడపలోని ప్రేమాలయ నిరాశ్రయుల ఆశ్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు ఆధ్వర్యంలో చంద్ర బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. టీడీప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలరాజు,నగర ఉపాధ్యక్షుడు కొండ సుబ్బయ్య రాయల్, కరీముల్లా, నాసరాలి, కొండ్రెడ్డి, జనార్దన్‌రెడ్డి, దుర్గాప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

శివకొండారెడ్డి ఆధ్వర్యంలో..: నగరంలోని అప్సర సర్కిల్ వినాయకస్వామి గుడిలో టీడీపీ నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం పేదలకు అన్నదానం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, కొండ సుబ్బయ్య, ప్రేమ్‌కుమార్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నారై కార్యాలయంలో..: కడప ఎన్‌ఆర్‌ఐ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పెట్టారు. పేద మహిళలకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్నారై కువైత్ ఉపాధ్యక్షుడు రహమతుల్లా, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాసాపేట శివ, జిలాని బాష, పలువురు పాల్గొన్నారు.

టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో...: యోగివేమన విశ్వవిద్యాలయంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కడప ఎర్రముక్కపల్లె..: కడప నగరం 45వ డివిజన్ వికాస్ హైస్కూల్ ప్రాంగణంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికాస్ హరికృష్ణ, మాజీ కార్పొరేటర్ సరస్వతమ్మ సమక్షంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో 22 డివిజన్ ఇన్‌చార్జి శ్రీనివాసులు, 45వ డివిజన్ నాయకులు యోహాన్,అనిల్, రమణ, లాజర్ పాల్గొన్నారు.

కడప మారుతీనగర్..: చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా ఆర్టీసీ కార్మికపరిషత్ జోనల్ కార్యదర్శి ఎం. పురుషోత్తం, కడప డిపో అధ్యక్షుడు చిట్టిబోయిన సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస రెడ్డి, ఆర్టీసీ కడప రీజనల్‌మేనేజర్ పి. గోపాల్‌రెడ్డి హాజయ్యారు. తొలత కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు కార్యక్రమంలో కార్మికపరిషత్ జోనల్ చైర్మన్ నారాయణ, జిల్లా ప్రసిడెంట్ ఏపీఎస్‌రెడ్డి, డిపో కార్యదర్శి రాజారెడ్డి పాల్గొన్నారు.

వేముల..: చంద్రబాబు 75వ జన్మదినాన్ని వేముల లో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేములలోని బస్టాండ్ వద్ద టీడీపీరాష్ట్ర ఉపాధ్యక్షుడుపేర్ల పార్థసారథిరెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

పులివెందుల..: ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి తన ఇంటి వద్ద కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 10గంటల ప్రాంతంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు వీవీ రమణ, మైసూరారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పులివెందులలో...



చెన్నూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు



పెండ్లిమర్రిలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు



చక్రాయపేట.. కేక్ కట్ చేస్తున్న బీటెక్ రవి



చింతకొమ్మదిన్నెలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు



పూజలు చేస్తున్న లక్ష్మీరెడ్డి తదితరులు



అన్నదాన కార్యక్రమంలో అమీర్‌బాబు



వల్లూరులో

సీఎం చంద్రబాబు 2047 విజన్ దేశానికే ఆదర్శం

● టీడీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి

కడప రూరల్; ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు 2047 విజన్ దేశానికే ఆదర్శమని టీడీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఏపీపీ గంగిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలోని లీగల్ సెల్ కార్యాలయలో ఆదివారం సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సురేష్, ఓబులేసు, అక్బర్‌బాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● **18వ డివిజన్‌లో :** కడప నగరం 18వ డివిజన్‌లో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు పొన్నోలు సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రెహ్మాన్, కమాల్, చిన్నవీరయ్య, ఓర్సు నరసింహులు, నాగేశ్వర్‌రెడ్డి, బయారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

● **50వ డివిజన్‌లో :** కడప నగరం 50వ డివిజన్‌లోని పాలెంపల్లె గ్రామంలో టీడీపీ నాయకుడు రామగంగిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తమారెడ్డి, నాగభూషణం, గడ్డం శ్రీను, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి బియ్యం బస్తాల వితరణ

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కడపలోని బృంద స్ఫూర్తి వృద్ధాశ్రమంలో పది బియ్యం బస్తాలను వితరణ చేశారు. వైవీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో వైవీయూ ప్రొఫెసర్ ఎం.వీ.శంకర్, డాక్టర్ వెంకటరామ్, డాక్టర్ సిరాజుద్దీన్ (పవర్‌గ్రిడ్), కేఎస్‌ఆర్‌ఎం కళాశాల డాక్టర్ నరేష్, సుబ్బారెడ్డి (మల్లారెడ్డి కళాశాల, హైదరాబాద్), వేణుగోపాల్ (శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల)లు పది బస్తాలను ఆశ్రమ వ్యవస్థాపకుడు న్యాయవాది బాలసుబ్బయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో వేనూస్ స్కిల్ అకాడమీ వేణుగోపాల్, వైవీయు సహ ఆచార్యులు డాక్టర్ ఎం.సుభాష్‌చంద్ర, రవికుమార్‌రెడ్డి, శ్రీనివాస ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌జె.మునయ్య, డాక్టర్ తుమ్మలూరు సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలుపుదల చేయాలి

కడప సెవెన్ రోడ్స్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై చేస్తున్న మారణ హోమాన్ని ఆపివేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జాతీయ నాయకుడు ప్రసాద్ అన్నారు. ఆదివారం నగరంలోని విశ్వేశ్వరయ్య భవన్ (ఇంజనీరింగ్ భవన్)లో జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై నరమేధాన్ని ఆపండి అనే సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం, ఎరుకుల హక్కుల పోరాట సమితి, రవిశంకర్‌రెడ్డి, విరసం వరలక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, బాబుబాయ్, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు

కడప క్రైం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : కడప అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసరు నాగరాజ్ అగ్నిమాపక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

'మానవత'లో చేరండి

కడప నాగరాజుపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మానవతా సంస్థ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని మానవత వ్యవ స్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ రూ.600 చెల్లిస్తే పేదవారికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రతినిధులు పాల్గొన్నారు.

చిలేకాంపల్లెలో బోనాలు, విందు

చక్రాయపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిలేకాంపల్లె గ్రామంలో ఇటీవల మాఊళ్లమ్మ దేవాలయాన్ని ప్రారంభించారు. ఆలయం 41 రోజులు పూర్తిచేసుకోవడంతో చిలేకాంపల్లె, గడ్డంవారిపల్లెలో అమ్మవారికి బోనాలు పెట్టి విందు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి హాజరయ్యారు. తొలుత గడ్డంవారిపల్లెకు చెందిన శివారెడ్డి, అతని సోదరుడు రవి కుమార్‌రెడ్డి ఏర్పాటుచేసిన విందు, అనంతరం నారపురెడ్డిగారిపల్లెకు చెందిన శివారెడ్డి (డీలర్) విందుకు హాజరయ్యారు. ఇటీవల టీడీపీ నేత భాస్కర్‌రెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆవులవాండ్లపల్లెకు చెందిన గంగిరెడ్డి ఆహ్వానం మేరకు వారి ఇంటికెళ్లారు.

స్వర్ణాంధ్ర సృష్టికర్త .. పేదలపెన్నిధి చంద్రబాబు

● ఘనంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ● కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు, అభిమానులు


ప్రొద్దుటూరులో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి


ఎర్రగుంట్లలో ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న సీఎంసురేష్‌నాయుడు


జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మార్కెట్‌యార్డు ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : స్వర్ణాంధ్ర సృష్టికర్త.. పేదల పెన్నిధి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును కాపాడగల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబునాయుడు 75వ వజ్రోత్సవ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 75 ఏళ్ల వయస్సులోనూ గాడితప్పిన రాష్ట్ర పరిపాలనను చక్కపెడుతున్నారన్నారు. టీడీపీ క్రమశిక్షణ గల పార్టీ అని రాష్ట్రంలో ఎన్నో కష్ట నష్టాలకు నిలబడి పార్టీని ఆయన నిలబెట్టారన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం వేగవంతం చేస్తున్నాడన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు వీఎస్ ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిల్లర్లు వద్ది బాలుడు, గంజికుంట ఆంజనేయులు, చౌడం వెంకట కొండయ్య, బాదుబోయిన సుబ్బారావు టీడీపీ నియోజక వర్గ పార్టీ అబ్జర్వర్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

బద్వేలులో: టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను బద్వేలు నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు చెరుకూరి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేలు నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న అనాథాశ్రమాలతోపాటు వృద్ధాశ్రమాల్లో సుమారు వంద బియ్యం ప్యాకెట్లు బ్రెడ్లు ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ జనసేన నాయకుడు బసవి రమేశ్, మాజీ జడ్పీటీసీ బీరం జయరామిరెడ్డి, బద్వేలు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, కల్లూరి నాగిరెడ్డి, బాలక్రిష్ణ, బద్వేలు నియోజకవర్గ చెరుకూరి రవికుమార్ యూత్ టీం పాల్గొన్నారు. అలాగే బద్వేలు పట్టణంలో ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టరు పరిటాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో: జమ్మలమడుగులో టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, ఇతర నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో: ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ వజ్రోత్సవ జన్మదిన వేడుకలు ఎర్రగుంట్ల టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ టౌన్, మండల అధ్యక్షులు ఎస్.సంజీవరెడ్డి, ఎం.మోహన్‌రెడ్డిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేశారు. స్థానిక అనాథాశ్రమంలో బ్రెడ్లు, బిస్కెట్లను పంపిణీచేశారు. రమేష్‌నాయుడు, నాగభూషణంరెడ్డి, చాంద్‌బాషా, కొండారెడ్డి, డి.రాజారెడ్డి, మల్లేసు పాల్గొన్నారు.

కొండాపురంలో: మండలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, లావనూరు నారాయణ రెడ్డి, తిమ్మాపురం బాబుల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, చామలబాబురెడ్డి, పద్మజ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో: మండల కేంద్రంలో సీఎం చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను ఆదివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా పాత బస్టాండుకు చేరుకుని పాత బస్టాండు సర్కిల్‌లో బర్త్ డే కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు శివరామిరెడ్డి, కుడుముల శశిధర్‌రెడ్డి, కేశవరెడ్డి, జగదీశ్వరరెడ్డి, రంగారెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, శేఖర్‌నాయుడు, ఆది, శ్రీకాంత్, బాబురెడ్డి, నాగేశ్వరరావు, సాయి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలవరంలో: మైలవరంలోని డాడీ హోమంలో సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అనాథలకు పండ్లను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మైలవరం మండల నాయకులు సూర్యపెద్దిరాజు, పెద్దపాపిరెడ్డి, కొండయ్యయాదవ్, చంద్ర, హరి, పాల్గొన్నారు.

అట్లూరులో : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు అట్లూరులో మండల టీడీపీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్.వెంకటాపురం టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అలాగే అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద బద్వేలు సంజీవని ఆసుపత్రి వైద్యాధికారులు ఆర్తో సర్వజిత్ సేన్ చక్రధర్‌రెడ్డి వారి ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించి 200 మందికి వైద్యచికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పేద వారికి చీరలు, పంచలు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీ పంచాయతీరాజ్ చాంబరు ఉపాధ్యక్షుడు మునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌ఎడ్డి, మండల యువ నాయకుడు జయక్రిష్ణారెడ్డి, టీడీపీ యూత్ లీడరు విష్ణువర్ధన్‌రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, ఈటె మస్తాన్, మట్లి గంగిరెడ్డి, పరమేశ్, బాబా లేబాకు రామక్రిష్ణరెడ్డి, పరశురనాం, యేసయ్య, ఎల్.నారాయణ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో: సీఎం చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు పోరుమామిళ్లలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 75 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు ఆవరణలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, ఎంపీటీసీ కల్వకూరి రమణ, నడిపి వెంకటసుబ్బయ్య, కల్లూరి వెంకటక్రిష్ణారెడ్డి, క్రిష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, కొండా రామక్రిష్ణారెడ్డి నాయబ్‌రసూల్, కరీముల్లా, అన్వర్, పాపయ్య, మురళీ, నాగేంద్ర పాల్గొన్నారు. పోరుమామిళ్ల టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకుడు బొజ్జ రోశన్న, పోరుమామిళ్ల మేజరు పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్, జిల్లా కార్యదర్శి తిరుమల శెట్టి సుబ్బారావు, కనమర్ల పూటి రామసుబ్బారావు, సీతా వెంకట సుబ్బయ్య, బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠంలో: బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వెల్లటూరు సాంబశివారెడ్డి, యత్తపు ఈశ్వర్‌రెడ్డి, పూజా శివాయాదవ్, తిప్పన జయరాంనాయుడు, గంగరాజు, రామాంజనేయులు, మేకల సుధాకర్, శ్రీను, నాగరాజు, చిలమల నాగయ్య, సర్పంచ్ నారాయణ, శీలం నరసింహ గౌడ్, మస్తాన్, సురేంద్ర, బింగి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాశినాయనలో: మండలంలోని వరికుంట్ల, ఆకులనారాయణపల్లె గ్రామాల్లో ఆదివారం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కస్తూర్బాగాంధి బాలికల పాఠశాలకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రూ.25వేల విలువైన ఇన్‌వర్టర్ అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గుర్విరెడ్డి, మండల అధ్యక్షుడు రాజారెడ్డి, బీజేపీ నాయకుడు బొజ్జా రోశన్న, బి.రవీంద్రారెడ్డి, నరసింహారెడ్డి, పోలిరెడ్డి, ఏ.రమణారెడ్డి, రోహిత్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, క్రిష్ణారెడ్డి, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంగంపల్లెలోగల బాలమ్మ సంత్రంలో ఆదివారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎనమల సుధాకర్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీచేశారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

బి.కోడూరులో: మండల కేంద్రమైన బి.కోడూరు నాలుగు రోడ్ల సెంటరులో టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, దుగ్గిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు సీఎం నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. అలాగే రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టరు పరిటాల వెంకటసుబ్బయ్య, తుమ్మలపల్లె గ్రామంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జయరామిరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బద్వేలులో అనాథలకు పంపిణీకి సిద్ధంగా ఉంచిన బియ్యంప్యాకెట్లు, ఫ్రూట్స్, బ్రెడ్లు ప్యాకెట్లు


పోరుమామిళ్లలో లక్ష్మి వెంకటేశ్వరుని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు


బి.మఠంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న టీడీపీ నేతలు


బద్వేలు పట్టణంలో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టరు పరిటాల వెంకటసుబ్బయ్య

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు పరుగెడుతోంది


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా

ఖాజీపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుముందు చూపుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధివైపు పరుగెడుతోందని మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా సాయిబాబా ఆలయంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదీక్షకు ముందుచూపు ఉన్న వ్యక్తి చంద్రబాబు అని, ఇలాంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో ఉంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, నాయకులు చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, గోవిందురెడ్డి, హరినాథరెడ్డి, గౌస్, నాగశివారెడ్డి, దుబ్బిరెడ్డి లక్ష్మిరెడ్డి, రామానాయుడు, ఇండ్ల సుబ్బారెడ్డి, జెండా మాబాష, ఆదినారాయణరెడ్డి, చంద్రభాస్కర్‌రెడ్డి, కమ్మా నరసింహులు, పుల్లయ్యనాయుడు పాల్గొన్నారు.

అంకాళమ్మను దర్శించుకున్న పుట్టా

ఖాజీపేట అగ్రహారం సమీపంలో నూతనంగా నిర్మించిన అంకాళమ్మను మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ దర్శించుకున్నారు. ఆదివారం ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొంగు ప్రశాంత్, కిశోర్‌కుమార్, రమణ, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

కడప-కర్నూలు జాతీయ రహదారిలోని భూమాయపల్లె వద్దగల అమ్మ అనాథ శరణాలయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని సన్నుపల్లెకు చెందిన త్రివిక్రంరెడ్డి విందు భోజనం ఏర్పాటు చేశారు.

ఘనంగా యేసుక్రీస్తు పునరుత్థాన పండుగ


ఈస్టర్ పండుగ సందేశం ఇస్తున్న పాస్టర్ సంతోష్ ప్రసన్నరావు

బద్వేలు రూరల్/ముద్దనూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక సిద్దవటం రోడ్డులోని సీఎస్ఐ చర్చిలో యేసుక్రీస్తు పునరుత్థాన పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ స్వరాజ్‌జీవన్‌బాబు మాట్లాడుతూ గుడ్‌ఫ్రైడే రోజున శిలువలో మరణించిన ఏసుప్రభు ఆదివారం నాడు మరణం గెలిచి తిరిగి లేచాడని ఏసుప్రభు మరణం జయించి మృత్యుంజయుడుగా పునరుత్థానుడుగా జ్ఞాపకం చేసుకుంటూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ కర్యాక్రమంలో చర్చి పరిపాలన సెక్రటరీ కిరణ్ ఎన్వర్డ్, మూరతోటి సునీల్‌కుమార్, స్వరాజ్, ప్రసన్న, జ్యోతి, స్త్రీ మైత్రి విభాగ వైస్ ప్రెసిడెంట్ సునీతజీవన్, సెక్రటరీ జానకమ్మ, దేవనందం, సంఘ సభ్యులు పాల్గొన్నారు. ముద్దనూరు మండంలోని చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్పీజీ, సీఎస్ఐ, హెబ్రోను,మన్న, హోసన్న, పెంతెకోస్తూ, గుత్తిశాల చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎస్పీజీ చర్చిలో పాస్టర్ రెవరెండ్ సంతోష్ ప్రసన్నరావు ఈస్టర్ పండుగ ముఖ్య సందేశాన్ని భక్తులకు బోధించారు.పండుగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

రాజుపాలెంలో: ఈస్టర్ వేడుకల్లో భాగంగా ఆదివారం వివిధ గ్రామాల్లోని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శుక్రవారం శిలువ వేసిన ఏసుక్రీస్తు తిరిగి ఆదివారం జన్మించారని ఈ పండుగ జరుపుకుంటారు. వేకువజామున 4గంటల నుంచి కొత్త బట్టలు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం యువకులు, పిల్లలు వసంతాలు, రంగులు చల్లుకుంటూ ఆనందంగా ఈ పండుగ జరుపుకున్నారు. సాయంత్రం వేళల్లో వివిధ గ్రామాల్లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.


ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

ప్రొద్దుటూరు టౌన్‌లో: పట్టణంలోని వివిధ చర్చిలలో క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం చర్చిలలో పాస్టర్లు యేసు క్రీస్తు గొప్పతనం, బైబిల్ ప్రాధాన్యత, ఈస్టర్ పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. రామేశ్వరంలోని సీఎస్ఐ చర్చిలో డివిజనల్ ఛైర్మన్ రెవరెండ్ జాకోబ్‌ఫ్రాంక్ తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రత్యేక ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవుల పాపాలను ప్రక్షాళన చేయడం కోసం శిలువ వేయబడ్డారని శుక్రవారం శిలువ వేయగా మూడవ రోజు ఆదివారం పునరుత్తానం అయ్యారని పేర్కొన్నారు. యేసుక్రీస్తు పునరుత్తానం అయిన సందర్భంగా ఈస్టర్ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చర్చిలలో భక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

జీవన ఎరువులతో ఆరోగ్యకర వ్యవసాయం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి

ప్రొద్దుటూరు రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జీవన ఎరువులు వాడకం వలన మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు వ్యవసాయం, దిగుబడి లాభసాటిగా ఉంటుందని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కొవ్వూరు గ్రౌండ్స్‌లో బయోఫ్యాక్టర్ కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ బయోఫర్టిలైజర్, ఆర్గానిక్ ఫర్టిలైజర్‌ను ఇప్పటికైనా రైతులు వినియోగించడం ప్రారంభాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, జమ్మలమడుగు వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, దువ్వూరు వ్యవసాయ అధికారి అమర్‌నాథ్‌రెడ్డి, బయోఫ్యాక్టర్ ఎండీ మురళి, జోనల్ మేనేజర్ సత్యనారాయణ, రీజనల్ మేనేజర్ వెంకటరాయుడు, ప్రతినిధులు మహాలక్ష్మి, మల్లికార్జున, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన డీలర్లు పాల్గొన్నారు.

తైక్వాండో శిక్షణకు ఓపెన్ ఆడిటోరియం ప్రారంభం


తైక్వాండో శిక్షణ పొందుతున్న చిన్నారులు

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులో తైక్వాండో అకాడమి ఓపెన్ ఆడిటోరియంను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ క్రీడాకారులు ఓపెన్ ఆడిటోరియంలో సాధన చేయడం వలన త్వరగా నేర్చుకుని పోటీల్లో పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాపోటీల్లో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అకాడమి డైరెక్టర్ సలీం మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తైక్వాండో శిక్షణ ఇస్తున్నామని, తమ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పథకాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కోచ్ మహబూబ్‌బాష, ఇన్‌స్టక్టర్ ఇస్మాయిల్, రియాజ్‌లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించండి


అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జమ్మలమడుగు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాలపై ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి సత్యంరెడ్డి తెలిపారు. ఆదివారం జమ్మలమడుగులో 7వ రోజు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాల గురించి జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమై 20వ తేదీ ఆదివారంతో వారోత్సవాలు ముగిశాయని వారు తెలిపారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

పోరుమామిళ్ల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు అగ్నిమాపక కేంద్రం అధికారి నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో కేంద్రం ఆవరణలో చుట్టుపక్కల ఉన్న వర్క్‌షాపు కార్మికులకు ప్రజలకు సమావేశం నిర్వహించి అగ్నిమాపక పరికరాల గురించి, సేవల గురించి అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.

ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ



జమ్మలమడుగు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు పట్టణంలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిచికెబాబు, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు

తిరుమలకు కదలిన పాదయాత్ర

రాజుపాలెం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన రాజుపాలెం నుంచి ఆదివారం తిరుమలకు పాదయాత్రగా తరలివెళ్లారు. గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక భజనలు చేసి పెద్దఎత్తున మహిళలు శ్రీ వెంకటేశ్వరస్వామి భజనలతో కీర్తించారు. గత ఆరేళ్లుగా కాలినడకన భక్తులు అక్కడ నుంచి తిరుమలకు వెళుతుంటారు.

వైభవంగా అంకాలమ్మతల్లి తిరునాళ్లు


గ్రామోత్సవంలో సుడిబండి

మైదుకూరు రూరల్ ,ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : మైదుకూరులో అంకాలమ్మతల్లి తిరుణాల మహోత్సవ వేడుకలు ఆదివారం నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అంకాలమ్మతల్లికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతూరులో సుడిబండి ఇంటింటి ముందుకు రావడంతో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. అంకాలమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు యాపరాల లక్ష్మినారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు యాపరాల చిన్న, ఏపీ రవీంద్ర, ఆకుల క్రిష్ణయ్య, టీచర్ పుల్లయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం



కాశినాయన ఏప్రిల్20(ఆంధ్ర జ్యో తి):మండలంలోని ఆకులనారాయ ణపల్లెలో ఆదివారం చౌడేశ్వరి అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో బంధు మిత్రులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ ఉత్సవాలల్లో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే టీడీపీ నాయకురాలు కె.విజ యమ్మ, కడప టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి, బసిరెడ్డి రవీంద్రారెడ్డి,పోలిరెడ్డి పాల్గొన్నారు.

మూడు కేసులు నమోదు

దువ్వూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు పరిసరాల్లో మద్యం తాగి వాహనాలు నడిపే ముగ్గురు వ్యక్తులపై ఆదివారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. విష్ణువర్ధన్‌రెడ్డి, నరేంద్ర, చాంద్‌బాష అనే వ్యక్తులు వారి వాహనాల్లో మద్యం తాగి వెళుతుండగా పట్టుబడ్డారని చెప్పారు. ఈ మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. ఆదివారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలోని పరిసరాల్లో ఉన్న పిచ్చిమొక్కలు, కంపచెట్లు, రాళ్లను, ఇతర వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఇందిరా, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రేవతి, డాక్టర్ సుశీల, తదితరులు పాల్గొన్నారు.